


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


మంగళవారం 12 నవంబరు 2024


# సమగ్ర అభివృద్ధికి కుటుంబ సర్వే ఎంతో దోహదం పడుతుంది

## పెద్ద శంకరంపేట లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మిగతా 4లో


# వినతులను స్వీకరించిన

**: జిల్లా కలెక్టర్ ఏం. మను చౌదరి**




మిగతా 5లో


# ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు

**: సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు**



**: అదనపు కలెక్టర్ మాధురి**


మిగతా 5లో


# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన డీసీఎం వ్యాన్

**- ఒకరి మృతి .మరొకరికి గాయాలు**




మిగతా 8లో


# ఘనంగా భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి

## అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరం లో భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి పద్మజ రాణి ,ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భముగా జిల్లా రెవిన్యూ అధికారి పద్మజ రాణి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 11 ఏళ్లపాటు విద్యాశాఖ మంత్రిగా పనిచేసి దేశంలో విద్యా వ్యవస్థను పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది . ఆయన రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా కూడా అపార సేవలు అందించారు. మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కూడా ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు . ఆయన సేవలకు గుర్తింపుగా నవంబర్ 11వ తేదీని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని జిల్లా రెవిన్యూ అధికారి పద్మజ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ



శాఖ దేవజా , డీఈఓ వెంకటేశ్వర్లు , పి డి మెప్మా గీత , యూవజన సంక్షేమ శాఖ ఖాసీం బేగ్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ వారిచే

## అవగాహన కార్యక్రమం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం కొత్త థీమ్ తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది . ఈ సంవత్సరం %జష్టుఎజూఅశీఅఅస్ర్ ష్ట్రవ టఅస్రష్ట్ శీ ర్శీజూ జూఅవబఎశీఅఖు% అనే థీమ్ తో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాలకు కారణమైన ప్రపంచంలోనే అతిపెద్ద అంటువ్యాధి. న్యుమోనియా అనేది బాక్టీరియా, వైరస్లు లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ల కారణంగా ఏర్పడే ఒక ఇన్ఫ్లమేటరీ రెస్పిరేటరీ డిజార్డర్, ఇది ఊపిరితిత్తుల గాలి సంచులను “అల్వియోలీ” అని పిలుస్తారు. ఇది గాలి సంచులలో ద్రవం లేదా చీము చేరడం వల్ల శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఇది ఒక అంటు వ్యాధి మరియు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తికి, ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులలో ప్రాణాంతకం కావచ్చు. న్యుమోనియా అనేది నివారించదగిన మరియు చికిత్స చేయగల అంటు వ్యాధి. చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ, గత సంవత్సరాల్లో న్యుమోనియా మరియు ఇతర శ్వాసకోశ అంటువ్యాధుల కారణంగా మరణాల సంఖ్య బాగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా న్యుమోనియా కారణంగా పెద్దలు మరియు చిన్నపిల్లలు కొన్ని లక్షల మంది ప్రాణాలను కోల్పోతున్నారు.

5 లేదా అంతకంటే తక్కువ వయసున్న పిల్లలు మరియు 65 అంతకంటే ఎక్కువ వయస్సు పెద్దవారు. ఆస్తమా, దీర్ఘకాలికి సీఓపీడీ, గుండె వ్యాధులు ఉన్నవారు,సిగరెట్ స్మోకింగ్ అధికంగా చేసేవారు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిఉన్నవారు, కొన్ని రసాయనాలు, కాలుష్య కారకాలకు, విషపూరిత పొగలకు గురైనవారు. ఈ వ్యాధికి గురైన వారు దగ్గు, రక్తంతో కూడిన కఫం , చలి జ్వరం, శ్వాస కోశాల్లో నొప్పి, ఛాతీ భాగంలో నొప్పి, తలనొప్పి, ఆక్సిజన్ స్థాయిల్లో హెచ్చుతగ్గులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో వికారం, వాంతులు లేదా విరేచనాలు కలుగుతాయి. న్యుమోనియా అంటువ్యాధి. వ్యాధి సోకిన వ్యక్తి దగ్గడం, తుమ్మడం వల్ల క్రిములు మనం పీల్చే గాలిలోకి వ్యాప్తిచెందుతాయి అని అన్నారు డాక్టర్ కె రవితేజ, కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్

## గ్రామపంచాయతీ గానే కొనసాగించాలి

### - ప్రజావాణిలో గడ్డపోతారం గ్రామస్తుల వినతి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా కాకుండా పంచాయతీ గానే కొనసాగించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్లు కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో గడ్డపోతారం గ్రామస్తులు గ్రామపంచాయతీ గానే కొనసాగించాలని ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీగా చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో పరిశ్రమలు విడుదల చేస్తున్న వాయు కాలుష్యం, జల కాలుష్యంతో విపరీతమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాపోయారు. వైద్యం చేయించుకోలేని పరిస్థితులు నెలకొన్నయని తెలిపారు. మున్సిపాలిటీగా ఏర్పడితే ప్రజల జీవన ఉపాధి దెబ్బతింటుందని, వ్యవసాయం కూడా చేసుకోలేని పరిస్థితి ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా పంచాయతీ కంటే మున్సిపల్ టాక్స్ లు స్థానిక పేద ప్రజలు కట్టలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రజలకు సంబంధించిన అన్ని



అంశాలను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ గానే గడ్డపోతారం న్ని యధావిధిగా కొనసాగించాలని విన్నపాలు చేశారు. కార్యక్రమంలో గడ్డపోతారం గ్రామస్తులు నారా బోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

### - తోట ఫౌండేషన్ డైరెక్టర్ ఆవుల శ్రవణ్ కుమార్

చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : జీవితంలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమిస్తూ, చదువును ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని తోట ఫౌండేషన్ డైరెక్టర్ ఆవుల శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతసాగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్లోని టెన్త్, ఇంటర్ లలో టాపర్లుగా నిలిచిన 12 మంది విద్యార్థులకు రూ.78 వేలు రూపాయల స్కాలర్షిప్పులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న గ్రామంలో జన్మించిన తోట శ్రవణ్ బాల్యం నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ప్రస్తుతం అమెరికాలోని అమోరి యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గత పదేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు తోట ఫౌండేషన్ పేరుతో స్కాలర్షిప్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్య నేర్పే టీచర్ ను నియమించి సొంత డబ్బులతో ప్రతీ ఏటా వేతనాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్,




ఫౌండేషన్ ప్రతినిధులు యాట్ల రవీందర్ రెడ్డి, సభ్యులు పరమేశ్వరాచారి, తిరుపతి, పాఠశాల హెచ్. ఎం. జ్యోతి, ధర్మయ్య, బొజ్జ రాజయ్య, లక్ష్మయ్య, మెట్ల శంకర్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో గాయత్రి వివేకానంద విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన కరాటే మాస్టర్ శ్రీకాంత్

దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి మూడవ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ గాయత్రి వివేకానంద పాఠశాల విద్యార్థులు రెండు బంగారు పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. లక్ష్యం షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం పటాన్చెర్ (జిహెచ్ఎంసి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్లో జాతీయస్థాయి కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం గాయత్రి వివేకానంద పాఠశాల కి చెందిన ఇద్దరు విద్యార్థులు తలారి నిశాల్ మూడవ తరగతి, కోన మనశ్విన్ ఆరవ తరగతి రెండు గోల్డ్ మెడల్స్



సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శ్రీకాంత్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు, కరాటే విద్య నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణ కోసం మానసికంగా శరీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ బురాని శ్రీకాంత్ సురేందర్ సాయికుమార్ అమర్ సింగ్ అభినందించారు.

## నాయకులకు రైతులకు ధన్యవాదాలు

- బి ఆర్ ఎస్ రైతు గర్జన విజయవంతం
- ఆనాటి జ్ఞాపకాలు గుర్తుచేసిన సభ.
- ఆనాడు ఈనాడు ఉద్యమంలో ముందంజలో కొల్చారం మండలం.





కొల్చారం మేజర్ న్యూస్ ఇటీవల ప్రభుత్వంపై వ్యతిరేకంతో రైతు గర్జన కార్యక్రమాన్ని కొల్చారం మండల పరిధిలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీమంత్రి హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అధ్యక్షత మేరకు కొల్చారం మండల రైతు గర్జన సభకు విచ్చేసిన. చింతా ప్రభాకర్. దేశపతి శ్రీనివాస్. మాణిక్ రావు. ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి. క్రాంతి కిరణ్. పద్మాదేవేందర్ రెడ్డి. మండల బి ఆర్ఎస్ నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పార్టీ కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఆనాటి ఉద్యమాన్ని మరల గుర్తుచేసిన వైనం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా కొల్చారం మండలం బి ఆర్ఎస్ నాయకులు గౌరీ శంకర్. మండల యువత విభాగ అధ్యక్షులు సంతోష్ రావు సంతోషం వ్యక్తం చేశారు.

## కుల గణన సర్వే దేశానికి ఆదర్శం

### మాజీ ఎంపీపీ పట్లోళ్ల మనోజ్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్:– తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే విజయవంతంగా కొనసాగుతుంది ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగనన సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా కుల గణన సర్వే చేస్తామని హామీ మేరకే ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు నాడు ఇందిరమ్మ నేడు రాహుల్ గాంధీ పేదల కోసం ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల కోసం ఇందిరా గాంధీ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కిందన్నారు పేద ప్రజలకు భూ పంపిణీ చేసిందన్నారు అప్పుడు ఇందిరమ్మ ఇచ్చిన ఇండ్లే నేటికీ ఉన్నాయన్నారు ఆరు గ్యారెంటీల అమలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం 500 కే గ్యాస్ దీపం పథకం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణం మాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు ఇంటింటికి నిర్వహిస్తున్న కుల గణన సర్వే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాల నే నిర్ణయం తీసుకోవాలంటే కులగనన సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఇంటింటి సర్వే నిర్వాహనకు అందరూ సహకరించి దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలి

### సిడిపిఓ పద్మలత



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: అంగన్వాడి కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అల్లాదుర్గం ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మలత సూచించారు. రేగోడు అంగన్వాడి కేంద్రంలో సోమవారం తనకి చేసి పలు రికార్డులు పరిసరాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు మంచి పౌష్టికాహారం, గుడ్లు, బాలామృతం, మురుకులు, ఇవ్వాలని అన్నారు. వంట చేసేటప్పుడు, వడ్డించేటప్పుడు అంగన్వాడి కేంద్రంలో పరిశుభ్రత పాటించాలని టీచర్లకు ఆయలకు సిడిపిఓ సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ, ఆయాలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన కార్పోరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ వార్డు కార్యాలయం లో లబ్ధిదారులకు డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామన్నారు.ఈ సందర్భంగా బొంబాయి కాలనీ కి చెందిన రజినీ జెస్సికా కు 20000, ఎంఐజి కాలనీకి చెందిన చంద్రయ్యకు 60000 వేల రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్ లను అందచేశారు.ఈ చెక్కులు హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహకారంతో రావడం జరిగింది అని కార్పొరేటర్ గారు అన్నారు.అనంతరం ఇంజనీరింగ్ అధికారులు,యు.బి.డి అధికారాల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ప్రజావసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని, పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శిచకూడదని, పెండింగ్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని, అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు తెలియచేసారు. యు.బి.డి విభాగం లో పార్కుల రిపేర్ పనులు త్వరగా ప్రారంభించాలని మేనేజర్ సమీరా గారిని కోరారు.ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ ఏ.ఈ దివ్య తేజ,వర్క్ ఇన్స్పెక్టర్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

# ఎకే పౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం పట్టణంలోఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు గాజుల బాబు చౌరస్తా షాపింగ్ సెంటర్లో ఘనంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది మరియు ఈఎస్ఐ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ






కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ గని పిసిసి సెక్రెటరీ, ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, షేక్ హబీబ్, రేహాన్ ఖాన్, శివకుమార్,అబ్దుల్ ఖయ్యూం, అసిఫ్, కరీ%శీ%ముద్ది, షాబుద్దీన్, శ్రీకాంత్, సయ్యద్ ఇర్ఫాన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాని పరామర్శించిన ఎమ్మెల్యే

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం మెలగిరిపేట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త మైలారం గోవింద్ రెడ్డి గత మంగళవారం నాడు అనారోగ్యంతో హాస్పిటల్లో మరణించడం జరిగింది. ఈరోజు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. గోవింద్ రెడ్డి తనయుడు సుభాన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సంగారెడ్డి, గోపాల్ రెడ్డి, భీమ్ రెడ్డి ల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వారిని పరామర్శించిన సందర్భంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి అరిపుద్దీన్, గ్రామ టిఆర్ఎస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,సర్పంచ్ మంజుల హనుమంత్ రెడ్డి ఎక్స్ సర్పంచ్ నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రమేష్ కార్యకర్తలు వీరారెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# పేటెంట్లు, కాపీరైట్ కలిగి ఉండడం ఉత్తమం

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న డాక్టర్ ఉమేష్ వి.బణాకర్

పటాన్ చెరు మేజర్ న్యూస్...ఔషధ తయారీ సంస్థలు తమ ఉత్పత్తులకు పేటెంట్లు, కాపీరైట్ లను కలిగి ఉండడం ఉత్తమమని ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ విశిష్ట ఆచార్యుడు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమబీ అకాడెమియాకు స్వతంత్ర సలహాదారు డాక్టర్ ఉమేష్ వి. బణాకర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో సోమవారం ఆయన 'మేథో సంపత్తి హక్కులు: ఐపీలో కెరీర్' అనే అంశంపై ఉదయం, 'విచ్ఛేద పద్ధతులు: సవాళ్లు' అనే అంశంపై భోజనానంతరం ఆయన ఆతిథ్య ఉపన్యాసాలు చేశారు.మేథో సంపత్తి హక్కుల ప్రాథమిక అంశాలు, వాటి రకాలు, వాటి కోసం దరఖాస్తు చేసే పద్ధతులకు డాక్టర్ ఉమేష్ వివరించారు. పేటెంట్లు, కాపీరైట్ లను కలిగి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా విశదీకరించారు. కాపీరైట్లను ఉల్లంఘించడం, పేటెంట్ల నిబంధనలను ఉల్లఘించడం వంటి అనేక ఉదాహరణలను ఆయన ఉటంకించారు. ఈ రంగంలోని వివిధ కెరీర్ ఎంపికలపై ఫార్మసీ విద్యార్థులకు ఆయన లోతైన అవగాహన కల్పించారు.విచ్ఛేద పద్ధతులు, సవాళ్లపై మాట్లాడుతూ, రద్దు యొక్క ప్రధాన సూత్రాలను, వెంటనే విడుదల చేసిన ఔషధాలపై నిర్వహించిన రద్దు అధ్యయనాలు, వీటిని అమలు చేయడంలో పరిశోధకులు ఎదుర్కొనే సవాళ్లను డాక్టర్ ఉమేష్ విడమరచి



చెప్పారు.ముందుగా గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ అతిథిని స్వాగతించి, పరిచయం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్. కుమార్, అతిథిని సత్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫార్మసీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



పెద్ద శంకరం పేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన జంగం చింటూ (25) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్య చేసుకున్నాడనీ స్థానిక ఎస్ ఐ శంకర్ తెలిపారు. ఈ మేరకు అతని బార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. శిరీష, ఎస్ ఐ శంకర్ లు తెలిపిన వివరాల మేరకు జంగం చింటూ, వాళ్ల రెండు సంవత్సరాల కొడుకు, బార్య తో కలిసి బీరం గూడలో ఉంటూ కూలి పని చేసుకుంటూ బతుకు తున్నారని చెప్పారు. గత కొద్దిరోజుల క్రితం ఆమె కాన్పు సమయం లో ఆరోగ్యం బాలేక ఖర్చుల కోసం బంధువుల దగ్గర నాలుగు లక్షల రూపాయలు అప్పు చేసారని కూలి పనుల తో వచ్చే డబ్బులను అప్పు కట్టడం తీర లేదంటూ తన భర్త తన తో చెప్పుకొని బాధపడేవాడని శిరీష తెలిపింది. వాళ్ళ బంధువుల పెళ్లి ఉండడంతో ఈ నెల 8 వ తేది నాడు బీరం గూడ నుండి శంకరంపేట కు వచ్చి ఇక్కడే ఉన్నారు. నిన్న అనగా ఆదివారం నాడు మధ్యాహ్నం వాళ్ళ బంధువుల పెళ్లి అయి పోయిన తర్వాత సర్వే నడుస్తుందని తనని తన కొడుకుని ఇక్కడే ఉండాలని చెప్పి, సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటి నుంచి బయలు దేరి వెళ్లాడని ఆమె తెలిపారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు వాళ్ల బంధువైన జంగం సతీష్ తనకి ఫోన్ చేసి శంకరంపేట ఊరి శివారులో గల తిరుమలా పూర్ చెరువులో తన భర్త దూకి మునిగి పోతు న్నాడని తనకు ఫోన్ చేయగా వెళ్లి, తన కుటుంబ సభ్యులతో చూసే సరికి నిన్న తన భర్త మృత దేహం దొరక లేదని అన్నారు. ఈ రోజు సోమవారం ఉదయం గజ ఈత గాళ్ల సాయంతో వెతకగా ఉదయం 8 గంటలకు తన భర్త మృత దేహం దొరికిందని అన్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల తన భర్త చెరువు లో దూకి చని పోయినాడని దరఖాస్తు ఇవ్వగా మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ శంకర్ వివరించారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆర్డీఓ

## వరి కొనుగోలను వేగవంతం చేయాలి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని రాంపూర్ .పోతంశెట్టిపల్లి. గ్రామాల లోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ ఇటీవల వరి కోసి కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు గా పోసి ఉంచిన వరి ధాన్యాన్ని త్వరగా కంప్లీట్ చేయాలి నాణ్యమైన. వారిని తీసుకోవాలని మాచర్ .ఉన్న వారిని పరిశీలించి తీసుకోవాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సకల సౌకర్యాలను కల్పించి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలను త్వరగా కంప్లీట్ చేయాలి అని వివరించారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం ఎమ్మార్వో గఫర్ మియా తో పాటు ఆర్ ఐ ప్రభాకర్ సొసైటీ సీఈవో శివకుమార్. సి సి సబిత. యాదగిరి నరసింహులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సదర్ ఉత్సవాలతో యువతలో ఐక్యమత్యం

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:గ్రామాల్లో సదర్ ఉత్సవాలు యువతలో ఐక్యమత్యం పెంచుతాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అన్నారు.ఆదివారం రాత్రి జిన్నారం మండల కేంద్రంలో యాదవ సోదరులు నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం సోదరులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో దున్నపోతుల విన్యాసాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు యువతలో ఐక్యమత్యం పెంచుతాయని కొనియాడారు. సదర్ ఉత్సవాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సోదరులు ప్రతాపరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సోదరులు, నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారు ఉన్నత విద్యను అభ్యసించాలి

## మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళులర్పించిన అదనపు కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రతి పేదవారు ఉన్నత విద్యను అభ్యసించాలని భావించి,దానికి అనుగుణంగా విద్యా సంస్థలను ఏర్పాటు చేసిన భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అదనపు కలెక్టర్ మెంచు నగేష్ పేర్కొన్నారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత ఇతర శాఖల అధికారులు మైనారిటీ పెద్దలతో కలిసి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సాహిత్యం, విద్యా వికాసాలకొరకు చిరస్మరణీయ కృషి చేసిన వ్యక్తిగా, చరిత్రపుటలకెక్కిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని కొనియాడారు. ఈరోజు ఆ దేశభక్తుని జయంతి సందర్భంగా విద్యారంగంలో శాస్త్ర, సాంకేతిక, స్త్రీ విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు, పండితుడు మరియు కవిగా ఆయన చేసిన కృషికి గుర్తింపుగా 1992లో మరణానంతరం అతనికి భారతరత్న పురస్కారం లభించింది అన్నారు.హిందూ-ముస్లిం ఐక్యత కోసం పోరాడిన అతను స్వతంత్ర భారతదేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేశాడు అని వివరించారు. జాతీయ విద్య దినోత్సవం శుభాకాంక్షలు "విద్య నేర్చుకో విలువ పెంచుకో ఈ ప్రపంచాన్నే మార్చగలిగే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి,జమ్లా నాయక్ ఏవో యూనిస్, , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, ఇంటర్మీడియట్ అధికారి జి మాధవి, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు

## : సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు

### : అదనపు కలెక్టర్ మాధురి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు అందాయని అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డి ఆర్ ఓ పద్మజ రాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచేలా సత్వరమే పరిష్కారం చూపాలని అన్నారు . ప్రజల కష్టాలు, అవసరాలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు . అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డి పి ఓ సాయిబాబా , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అధికారులు జవాబీదారుగా పని చేయాలి

**- ప్రజావాణిలో 65 దరఖాస్తులు స్వీకరణ - రానున్న ప్రజావాణిలో ఏ ఏ శాఖ వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయో**

**తెలుపాలి : అదనపు కలెక్టర్ నగేష్**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ 65 దరఖాస్తులు స్వీకరించారుఅనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. రానున్న ప్రజావాణిలో ఏ ఏ శాఖ వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయో తెలుపాలని ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు ధరణి 17, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-04 , ఇతర సమస్యలు 44ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి



శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో సాధారణ జనరల్ బాడీ సమావేశం




చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన సోమవారం సాధారణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. చేర్యాల పట్టణంలో చానిటేషన్ నీటి సరఫరా విద్యుత్ దీపాలు ఇతర సమస్యలు వివిధ అభివృద్ధి పనులు వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. వివిధ వార్డులలో ధ్వంసమైన సిసి రోడ్లు పలు పట్టణ అభివృద్ధి పనులపై తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన అనంతరెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్:- మండలంలో రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి తన వంతు సాయంగా తనకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించడంలో గత కొన్ని సంవత్సరాల నుండి సేవ చేస్తూ రైతులకు తోడ్పాటు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుంతపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు అనంతరెడ్డి ఎప్పుడు ముందుంటాడు శనివారం సాయంత్రం గొల్ల పల్లి గ్రామానికి చెందిన చాకలి లింగమయ్య ఎద్దు ప్రమాదవశాత్తు చనిపోయింది ఆ రైతు కుటుంబానికి తన వంతు సహాయంగా పడమటి అనంత్ రెడ్డి 15 వేల ఆర్థిక సహాయాన్ని రైతు కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ రైతుకు ఆపద వచ్చిన ధనవంతు సహాయంగా తనకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని తెలిపారు మండలంలో ఏ గ్రామంలో ప్రమాదవశాత్తు పశువులు చనిపోయిన అనంతరెడ్డి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వస్తున్నారు.

# చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి

## డాక్టర్ హెమ్రాజ్ సింగ్



దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ హేమ్రాజ్ సింగ్ సూచించారు. సోమవారం దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్నపిల్లలతో పాటు వృద్ధులు తప్పనిసరిగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి రావద్దని సూచించారు. గుండె జబ్బు హస్తమా ఉన్నవారు వైద్యుల సలహాలు పాటించాలన్నారు. చలి తీవ్రతతో ఎక్కువ శాతం బ్రెయిన్ స్ట్రోక్ హాట్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఎవరైనా వ్యాధుల బారిన పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దని కోరారు.

# ప్రారంభానికి నోచుకొని పశు వైద్యశాల



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల :- చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామంలో నిర్మించిన పశు వైద్యశాల భవనం నిర్మించి సంవత్సరాలు గడు-స్తున్నప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ లేక నిరుపయోగంగా మారడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రుపాయలు వెచ్చించి గ్రామంలో పశు వైద్య శాల భవనం నిర్మిస్తే అదికాస్తా ప్రారంభానికి నోచుకున్న ఉపయోగం లేకుండా పోయింది. గ్రామానికి చెందిన జనాభాలో ఎక్కువ శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. రైతుల పశువులను చేర్యాలకు తీసుకువచ్చి వాటికి వైద్యం అందించేందుకు ఇబ్బందులు తలెత్తుండడంతో ప్రభుత్వం కడవేర్గులో పశువైద్యశాల కోసం భవనం నిర్మించింది. సంబంధిత శాఖ అధికారులు భవనం ఉన్నప్పటికీ దానిని వినియోగించుకోవడం లేదు. సంబంధిత శాఖ అధికారులు ఇకనైనా స్పందించి నిరుపయోగంగా ఉన్న భవనంలో పశు వైద్యశాల కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సమగ్ర అభివృద్ధికి కుటుంబ సర్వే ఎంతో దోహదం పడుతుంది

## పెద్ద శంకరంపేట లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : సమగ్ర అభివృద్ధికి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ ఇతర అంశాలకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో దోహదపడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.. సోమవారం పెద్దశంకరపేటలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు జరుగుతున్న సర్వేలో ఎన్యుమారెటర్లు సేకరించిన డేటా ఎంట్రీ వివరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు.. సర్వే మెటీరియల్ పటిష్ట భద్రతకై ట్రంకు పెట్టెలో భద్రపరచాలని ఆదేశించారు.. సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని కలెక్టర్ ఎన్యు మేటర్ లకు సూచించారు.. సర్వే సమగ్ర అభివృద్ధికి తొలి మెట్టు అని దీని ద్వారా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంపై ఏది అవసరమో ఎలా అమలు చేయాలని అంశాలపై ప్రణాళికలు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు.. ప్రజలు సర్వే సిబ్బందికి కుటుంబ సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు.. రోజు వారీగా జరిగిన సర్వే వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో ఆన్లైన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.. ప్రతి మండలానికి అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామన్నారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా డిటి శ్రీనివాస్ ఈవో వెంకట రాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితకుటుంబాలను పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక (అర్ సి) సూర్య మేజర్ న్యూస్: నియోజక వర్గ పరిధిలోమృతి చెందిన బాధిత కుటుంబాలను సోమవారం రోజున దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. రాయపోల్ మండలంలోని ముంగిసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు తండ్రి ఇటీవలె అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని బారోస ఇచ్చారు.ఆయనతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్ రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట సుధాకర్ కిష్టారెడ్డి మహేష్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ కరుణాకర్ లింగారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ స్వామి తిమ్మక్కపల్లి మల్లేశం టెంకంపేట రాజు సయ్యద్ నగర్ ఇస్మాయిల్ వీర రెడ్డిపల్లి ఆంజనేయులు లింగారెడ్డి పల్లి మల్లేశం ప్రభు రామకృష్ణ కొండరి స్వామి రామ్ సాగర్ సురేష్ రాంసాగర్ ఆదిరెడ్డి సిద్దిరాములు తిరుపతి రెడ్డి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినతులను స్వీకరించిన : జిల్లా కలెక్టర్ ఏం. మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 77 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు మైనారిటీ సంక్షేమ



శాఖ వారి అధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు సమావేశ మందిరంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి గా ఆయన సుదీర్ఘ కాలం పని చేశారని ఆయన ఆశించిన విధంగా దేశీయ విద్యరంగాన్ని వికసింపచేయడానికి గట్టి చర్యలు అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివపంచాక్షరజపయజ్ఞసుహిత శ్రీ గురుపాదుకార్చన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో సోమవారం శివ పంచాక్షర జపయజ్ఞ సహిత శ్రీగురుపాదు కార్చాన మహోత్సవ కార్యక్రమాన్ని మహేశ్వర శర్మ సిద్ధాంతి చేతుల మీదుగా నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి శ్రీగురుపాదు కర్చనా పాల్గొని స్వామివారి ఆశీస్సులు ప్రవచనాలు విని ఆశీస్సులు తీసుకొని నారాయణఖేల్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని భగవంతుని కోరుకున్న ఎమ్మెల్యే పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో పట్లోళ్ల విఠల్ రెడ్డి మరియు ఎమ్మెల్యే సోదరులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గం నేతలు మహిళాలు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేశారు



# కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డిఆర్డిఓ జ్యోతి



పుల్కల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మిన్పూర్ ,చౌటకూర్ మండల పరిధిలోని వెంకట కిష్టాపూర్, వెండి కోల్, బొమ్మారెడ్డి గూడెం, ఉప్పరిగూడెం, గ్రామాల కొనుగోలు కేంద్రాలను డి ఆర్ డి ఓ జ్యోతి తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడి క్లీనర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించేలా అవగాహన రైతులకు కల్పించారు ధాన్యం విక్రయించిన రైతులకు వివరాలు ట్యాబ్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు ధాన్యం సేకరణ ప్రక్రియను సజా వుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పరిన్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ఎస్ మల్లేష్, జయశ్రీ, ఏపిఎం శివలక్ష్మి, సిసీ ఎస్ శేఖర్ ,శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.

# నియోజక వర్గ బాధిత కుటుంభాలకు అండగా ఉంట

## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక (అర్ సి) సూర్య మేజర్ న్యూస్: నియోజక వర్గ పరిధిలో తోగుట మండల పరిధిలోని బాధిత కుటుంభాలకు అండగా ఉంటామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం రోజున మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో ఇటీవాల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిక్కుడు నర్సింలు కుటుంబ సభ్యులను కన్గల్ గ్రామానికి చెందిన మెడికే యాదయ్య ఆత్మహత్య పాల్పడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్రరుకు శ్రీనివాస్ రెడ్డి పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి మాజీ ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్క%శీ% స్వామి మాజీ ఎంపిటిసి పిట్ల సత్తయ్య నాయకులు బూస నిరంజన్ రెడ్డి భూపాల్ రెడ్డి బషీర్ లింగాల కృష్ణ చిక్కుడుప్పలయ్య స్వామి బ(రెక%శీ%ల స్వామి గోపాల్ పంది రాజు ప్రవీణ్ అన్సర్ పిట్ల నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ జీ అంజయ్యకు

## ఘనంగా సన్మానించినా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య



రాయికొడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని నాగ్వర్ గ్రామములో సొమవారం నాడు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ ప్రజలు,అందులో భాగంగా రాయికొడ్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య గ్రంథాలయ చైర్మన్ జీ అంజయ్య గారికి ఘనంగా సన్మానించడం జరిగింది.

# 98 ప్లాట్లలో సేల్ అయినవి 9 ప్లాట్లు మాత్రమే.



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఫ్లాట్ల వేలానికి స్పందన కరువైంది. 98 ప్లాట్ల వేలానికి గాను కేవలం ఏడుగురు మాత్రమే వేలం పాటలో పాల్గొనగా అందులో ఒక్క సభ్యుడే మూడు ఫ్లాట్లు మరో వ్యక్తి రెండు ప్లాట్లను దక్కించుకోగా మిగిలిన వారు ఒక్కో ఫ్లాట్ చొప్పున దక్కించుకున్నారు కాగా ఫ్లాట్ ల వేలంలో అత్యధికంగా గజం 6600 రూపాయలకు ఉంద్రాయి గ్రామానికి చెందిన గుండెల్లి లింగం పాడగా 5700 రూపాయలకు పలువురు ప్లాట్లను దక్కించుకున్నారు ముంద్రాయి గ్రామానికి చెందిన గుండెల్లి లింగం 1, 53, 101ప్లాట్లను ఒక్కడే వేలం పాట లో దక్కించుకోగా, తండ్రి కూతుర్లు

### ఈనెల 20న మళ్లీ వేలం పాట నిర్వహించనున్న అధికారులు.

అయిన అనంతుల వీరన్న, అనంతుల నిఖిల లు ఫ్లాట్ నెంబర్ 95, 96 లను 5700 చొప్పున వేలంపాటలో దక్కించుకున్నారు. వీరితోపాటు రాగుల రవీందర్ ఫ్లాట్ నెంబర్ 59 ని 5700కు, ఓజ్జల జయంతి ఫ్లాట్ నెంబర్ 58 ని 5700కు, చామల ప్రశాంత్ ఫ్లాట్ నెంబర్ 100 ను 5700 కు, పెండెం శశికాంత్ ఫ్లాట్ నెంబర్ 97ను 5700కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సుడా వైస్ చైర్మన్ అశ్రిత్ కుమార్ మాట్లాడుతూ వేలంపాటలో ఫ్లాట్లను దక్కించుకున్న వారు వారం రోజుల్లోగా 25 శాతం అమౌంట్ కట్టాలని, మిగిలిన అమౌంట్ ను 60 రోజుల్లో పూర్తిగా కట్టాలని, మొత్తం అమౌంట్ ను ఒకే వారంలోపు కడితే మూడు శాతం రిబేట్ ను అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 20 న మళ్ళీ వేలంపాట నిర్వహించనున్నట్లు, ఆసక్తి కలిగిన వారు సుడా ఆఫీసులో సంప్రదించాలని ఆయన కోరారు. సుడా ఆఫీస్ వద్ద భూబాధితుల నిరసన. సుడా ఆఫీసులో సుడా వెంచర్ కి సంబంధించిన వేలంపాట జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న మిట్టపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ సతీష్, అఖిల్ గౌడ్ లు వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి చేరుకొని సుడా వెంచర్ కు సంబంధించి తమకు ఎలాంటి పరిహారం అందించలేదని, అక్కడి భూములతో సంబంధం లేని వ్యక్తులకు ఫ్లాట్లను ఇవ్వడంతో పాటు పరిహారము ఇచ్చారనిఆవేదన వ్యక్తం చేశారు.

# ఆస్తికోసం అంత్యక్రియలు ఆపేశారు..!

### -చిన్నకోడూరులో అమానవీయ ఘటన



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : ఆస్తికోసం వృద్ధురాలి అంత్యక్రియలు ఆపి,ఇంట్లో మృతదేహాన్ని వదిలి..నోటరీకి ఆఫీస్ కు వెళ్లిన అమానవీయ ఘటన మండల కేంద్రమైన చిన్నకోడూరు లో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన వంగ కిష్టవ్వ ( 90 ) ఆదివారం మధ్యాహ్నం మ-రణించింది. కిష్టవ్వకు ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు. పెద్ద కుమారుడు నారాయణ, రెండో కుమారుడు రాజేశం, మూడో కుమారుడు రామ్ శంకర్, కూతురు కళావతి కాగా ముగ్గురిలో ఇద్దరు కుమారులు మ-రణించారు. రెండో కుమారుడు రాజేశం తల్లి ఆరోగ్యంగా ఉన్న సమయంలో తల్లి పేరున ఉన్న సుమారు రూ. 30 లక్షల విలువగల ఇంటిని తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇదే విషయంపై ఇరువురి కుమారుల కుటుంబ సభ్యులు పలు మార్లు సంఘంలో మాట్లాడిన రాజేశం వినలేదు. ఈ క్రమంలో తల్లి మరణించడంతో పెద్దకుమారుడు, చిన్న కుమారుల కుటుంబ సభ్యులు రాజేశం పేరు మీద ఉన్న ఇంటిని మూడు భాగాలుగా రిజిస్ట్రేషన్ చేస్తేనే అంత్యక్రియలు చేయాలని పట్టుబట్టి కూర్చున్నారు. దీంతో గ్రామంలోని కుల సంఘం సభ్యులు ఇరు వర్గాలకు నచ్చజెప్పి నోటరీ ద్వారా మూడు భాగాలకు ఏర్పాటు చేశారు. నోటరీ చేయించడానికి కుటుంబ సభ్యులు సిద్దిపేటకు వెళ్లారు. చనిపోయిన వృద్ధురాలి పట్ల ఇంత పాషవికంగా ప్రవర్తించిన కుటుంబ సభ్యులపై గ్రామస్తులు మండి పడ్డారు.

# విద్యార్థులు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు సెయింట్ ఆంథోనీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల, సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత



ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరుఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ , ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముబారక్ పూర్ (బి) గ్రామంలో బంగారు మైసమ్మ జాతర



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ముబారక్ బి గ్రామంలో వెలసిన బంగారు మైసమ్మ జాతర గత 17 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతరకు చుట్టుపక్కల 5 గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మహిళలు బోనాల సమర్పించడం జరుగుతుంది. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులను చెల్లించుకుంటారు. అమ్మ వారి ఆశీస్సులు తమపై ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని భక్తులు కోరుకుంటారు. ఈ జాతర 17 సంవత్సరాల నుండి హైదరాబాదు వాస్తవ్యులు ఆధ్వర్యంలో జాతరను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

# కొనుగోళ్లు వేగవంతం చేయాలి: బీజేపీ మండల కార్యదర్శి చీమల రాములు



మిరుదొడ్డి ,మేజర్ న్యూస్: రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డి విరిచే విధంగా పాలన ఉందంటూ బీజేపీ మండల పార్టీ కార్యదర్శి చీమల రాములు సోమవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వడ్లు కొనుగోలులో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గరిచేస్తున్నారని మండిపడ్డారు.వడ్ల కొనుగోళ్లలో వేగవంతం చేయాలని కోరారు.రైతు భరోసా మరిచారంటూ ఎద్దేవ చేశారు.గొప్పలు చెప్పడం కాదు చెప్పిన హామీలను నేరవేర్చాలంటూ ప్రభుత్వానికి సూచించారు .

రైతులోాస తగిలితే ప్రభుత్వాలు కూలిపోతాయని అన్నారు.ఆరు కాలం కష్టించి పంట పండిస్తే అమ్మడానికి సైతం అష్ట కష్టాలు పడవలసిన దౌర్భాగ్య స్థితి రైతులకు ఏర్పడిందంటు అవేదన వ్యక్తం చేశారు.

# ఉమ్మడి పుల్కల్ మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపు లు

### అధిక ధరలు అమ్మిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

పుల్కల్ మేజర్ న్యూస్బీ ఉమ్మడి పుల్కల్ మండలంలోని శివంపేట్, చౌటాకూర్ మండల పరిధిలోని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడిపిస్తు ఉదయం 6:00 నుండి మద్యం ప్రియులు తాగడంతో గ్రామాలలోని చిన్న చిన్న గొడవలు జరుగుతున్న అధిక రేట్లు మద్యం విక్రయిస్తున్న ఏ ఒక్క గ్రామాలలో బెల్ట్ షాపులను తనిఖీ చేసిన పాపాన ఎక్సైజ్ శాఖ పోలేదు మద్యం గ్రామాల్లో ఏరులై పారుతున్న గ్రామాల్లో గొడవలు జరుగుతున్న కుటుంబాలు చెల్ల చిదరమవుతున్న బెల్ట్ షాపులపై దాడి చేయడంలో ఎక్సైజ్ శాఖ విఫలమైంది సింగూర్ టూరిజం వచ్చే వాహనదారులు కూడా మద్యం తాగి వా హనాలు నడపడంతో ఆక్సిడెంట్ అయిన రోజుల కూడా ఉన్నాయి ఇటీవల కాలంలో ఏ ఒక్క గ్రామాన ఏ ఒక్క ఎక్సైజ్ అధికారి బెల్టు షాపులపై దాడి చేసిన దాఖల లేదు కనీసం పోలీసు సిబ్బంది కూడా బెల్ట్ షాపులపై దాడి చేయడానికి వెనుకడుతున్నారు సామాన్య ప్రజలను కాపాడడంలో మద్యం ప్రియుల నుండి వారిని రక్షించడంలో ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ విఫలమైందని చెప్పొచ్చు బెల్టు షాపులతో గొడవలతో కుటుంబాలు రోడ్డు మీద పడే విధంగా చేస్తారో లేదా బెల్ట్ షాపులను కట్టడి చేసి గ్రామాలను సామాన్య ప్రజలను కాపాడుతరో అధికారులు తెలుసుకోవాలి విపరీతమైన మందు తాగడం వలన గ్రామాలలో కుటుంబాలు వీధిన పడుతున్నాయని వారిని రక్షించడానికి అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సామాన్య మధ్యతరగతి ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యా విధానంలో గుణాత్మక మార్పులు : డా:జె.ఉమా మహేశ్వరీ

సిద్దిపేట:మేజర్ న్యూస్: జాతీయ విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు ఎనలేనివని కొనియాడారు డాక్టర్.జె.ఉమా మహేశ్వరి.సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి సామాజిక శాస్త్రాలు,ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి జాతీయ విద్యాశాఖ మంత్రిగా విశేష సేవలందించిన మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా సోమవారం జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డా.జి సునీత హాజరయ్యారు.ముఖ్య వక్తక ఆంగ్ల విభాగాధిపతి సహాయ ఆచార్యులు డా.జె.ఉమా మహేశ్వరి మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతరత్న పురస్కారాన్ని కూడా అందుకున్నారని వారి సేవలు నేటి ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు ఎంతో మార్గదర్శకమని అన్నారు. భారతదేశ విద్యా విధానంలో అనేక నిర్మాణాత్మక మార్పులు వచ్చాయని విద్యను అందించే కళాశాలల, విశ్వవిద్యాలయాల సంఖ్య స్వాతంత్రం వచ్చినాటితో పోలిస్తే నేటికీ 84% పెరిగిందని అనేక గుణాత్మక మార్పులు భారతదేశ విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్నాయని అన్నారు. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం విద్య అందరికీ అందుబాటులోకి వచ్చిందని అదేవిధంగా నైతిక విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత వర్తమాన టీచర్లపై




ఉందని తెలిపారు.తరగతి గది యొక్క రూపంతరం మారిందని బహుళ విద్య అందుబాటులోకి వచ్చిందని మార్కెట్ ప్రమాణాలకు అనుగుణంగా పాఠ్యంశాలు రూపొందాయని చెప్పారు. అర్థశాస్త్ర విభాగాధిపతి డా.ఏ. అనురాధ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని అర్థశాస్త్ర సహాయచార్యులు డా.ఎం. శ్రద్ధానందం సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.పి.అయోధ్య రెడ్డి, ఐక్యూ.ఏ.సీ.కోఆర్డినేటర్ సిహెచ్ మధు-సూదన్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ సులేమాన్,అకాడమిక్ కో ఆర్డినేటర్ పిట్ల దాస్,ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల ప్రోగ్రాం అధికారులు డా.ఎం. శ్రద్ధానందం,డా.కే.రాణి,కే.విశ్వనాథ్, బి కృష్ణయ్య,జి.బాలకిషన్ పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఉద్యోగ నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అందజేశారు. సోమవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్లో గల ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఉద్యోగ నియామక పత్రాలను పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎంఎల్ఏ పి విజయ రెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు.

## -కార్యక్రమంలో పాల్గొన్న విజయారెడ్డి



కార్యక్రమంలో ఆర్టీఏ ఉన్నత అధికారులతో పాటు ఆర్టీఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## ★అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్, తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అసద్ ఖాన్ ఖాద్రి



హైదరాబాద్, మేజర్న్యూస్: విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ను కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్, తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అసద్ ఖాన్ ఖాద్రి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ను గ్రామస్తులందరూ కొట్టడం ఏమిటని జిల్లా కలెక్టర్కు రక్షణ లేదా ఈ ప్రజాస్వామ్యంలో కలెక్టర్నే కొట్టే పరిస్థితి వస్తే ఇక సామాన్య ప్రజలకు రక్షణ ఏ విధంగా ఉంటుంది ఆయన ప్రశ్నించారు. ఈ గొడవకు వెనుక దాగున్న గ్యాంగ్ లీడర్ ఎవరో ప్రజలు తెలుసుకుంటున్నారని పేద ప్రజలను రెచ్చగొట్టి ఇటువంటి గొడవలు క్రియేట్ చేస్తున్న వారు ఎవరో ప్రజల్లో ఎంతో కాలం పట్టకుండా బయటకు వస్తుందని అప్పుడు వారు ఎవరో ప్రజలే చూపిస్తారని అన్నారు. దీనికి నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నాడు అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపడతామని, దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుంది. అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి ఈ దాడిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని ఇటువంటి సంఘటనలో పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని విచారణ జరిపించి భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలకు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అసద్ ఖాన్ ఖాద్రితో పాటు పలువురు మానవ హక్కుల కమిషన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి యావజ్జీవం, పదివేల జరిమానా

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో మభ్యపెట్టి, అపహరించి పెళ్లి చేసుకుని, బలవంతంగా లైంగిక దాడికి పాల్పడిన సంఘటన కేసులో ఏపీ రాష్ట్రం శ్రీకాకుళానికి చెందిన నిందితుడు కనకాల రాజేష్ కు సోమవారం న్యాయమూర్తి పోక్సో చట్టం ప్రకారం యావజ్జీవ కారాగార శిక్ష విధించడం జరిగింది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్లోని గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి గారు నిందితుడిని దోషిగా నిర్ధారించి, యావజ్జీవ కారాగార శిక్ష, పది వేల జరిమానా విధించారని పోలీసులు తెలిపారు.

# చట్టాన్ని చేతిలోకి తీసుకొని చంపుతామని బెదిరిస్తున్నారు

శంషాబాద్, మేజర్ న్యూస్ ( నవంబర్ 11) : శనివారం శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి రెవెన్యూ పరిధిలోని 50 సర్వే నెంబర్లు చోటు చేసుకున్న ఘటన నేపథ్యంలో మోహన్ నాయక్ మాట్లాడుతూ... మదనపల్లి 50 సర్వే నెంబరులోని 50/29, 50/68, 50/20 గల నెంబర్లలో 10 ఎకరాల 2 గుంటల భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. అయితే ఇందులో 2 ఎకరాల భూమి రోడ్డు కోసం ప్రభుత్వం తీసుకోగా మిగిలిన 8 ఎకరాల భూమిలో మేము వ్యవసాయం చేసుకుంటున్నాము. మేకలబండ తండాకు చెందిన రైతులు ఈ భూమి మాదని మమ్మల్ని భయపెట్టి బెరిస్తుండంతో మేము పోలీసులకు ఫిర్యాదు చేశాము పోలీసులు మాకు రక్షణ కోసం వస్తే పోలీసుల మీదకు దాడికి పాల్పడితున్నారని మోహన్ నాయక్ తెలిపారు. అయితే ఇదే 50 సర్వే నెంబరు 50/2, 50/3, 50/4, 50/5, 50/15 నెంబర్లలో వారికి వున్న 25 ఎకరాల భూమిని గతంలో ఇక్బాల్ సింగ్ అనే వ్యక్తి అమ్ముకున్నారు.

# కీసరగుట్ట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ దంపతులు





నల్లకుంట, మేజర్ న్యూస్: పవిత్ర కార్తిక మాస సోమవారం ను పురస్కరించుకుని కీసరగుట్ట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ దంపతులు పలు విశేష పూజలు నిర్వహించారు.అత్యంత భక్తి శ్రద్ధలతో రుదభ్రిషేకం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా దీపారాధన జరిపారు.అనంతరం వేద పండితులకు సాలెగ్రామ,దీపాదానం చెసారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గేటు మీద పడి విద్యార్థి మృతి చెందిన సంఘటనలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ కలెక్టర్ తో మాట్లాడారు. ఆయన సూచన మేరకు సోమవారం హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగొని రవీందర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా బాధితుడి తల్లి సరోజకి రూ.5 లక్షలు ప్రభుత్వ ఎక్స్రేషియా ఇప్పించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, బిఆర్ ఎస్ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, బండారి భాస్కర్, దాసర ముని శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, గంగని శ్రీనివాస్, ఆలకుంట మల్లేష్, బాలస్వామి, చిన్న రాములు ముదిరాజ్ కాలనీ చెందిన మధు ముదిరాజ్ పాల్గొన్నారు.



కార్తీక సోమవారం పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు కూకట్ పల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఈ కార్తీకమాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్య ఫలితం ఉంటుందని అన్నారు.. ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి

హైదరాబాద్, మేజర్న్యూస్: విధి నిర్వహణలో భాగంగా ఫార్మాస్యూటికల్ కంపెనీ ఏర్పాటుపై చర్చించేందుకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిలపై కొంత మంది రైతుల పేరుమీద భౌతికంగా దాడి జరిపి ప్రభుత్వ వాహనాలను ధ్వంసం చేయడమే గాకుండా వెంకట్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి చేయి చేసుకున్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇలాంటి దుర్ఘటన హేయమైన, నీతిమాలిన చర్య అని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి తీవ్రంగా ఖండిస్తోందని, ఈ ఉన్మాద చర్యలో పాల్గొన్న దోషులు ఎవరైనా, ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారి అయిన కలెక్టర్ ప్రతీక్ జైన్ మీద, ఇతర అధికారుల జరిగిన దాడి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అంతేగాని చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని అధికారుల మీద దాడుల చేయడం నీతిమాలిన చర్యగా అభివర్ణిస్తూ భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని చైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి టి. సుధాకర్‌రావులు దాడి పట్ల నిరసనగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు మెమోంటోను అందజేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి, ప్రత్యేకంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మెమోంటోను అందజేసి అభినందించారు.

# చట్ట సభల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కేటాయించాలి

**- మహిళల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తాం.. - భా,జా,మ,స.రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన**



సిద్దిపేట:మేజర్ న్యూస్: మహిళలకు రాష్ట్ర శాసన సభల్లో, పార్లమెంటు ఉభయ సభల్లో యాభై శాతం రిజర్వేషన్లు కేటాయించాలని రిజర్వేషన్ల అమలు కోసం భారత జాతీయ మహిళా సమైక్యగా నిరంతరం పోరాటం చేస్తామని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు.సోమవారం సిద్దిపేటలోని స్థానిక ఎడ్ల గురువారెడ్డి భవన్ లో జరిగిన భారత జాతీయ మహిళా సమైక్య సిద్దిపేట జిల్లా నిర్మాణ కౌన్సిల్ కు ఆమె హాజరై మాట్లాడారు.నిర్మాణ కౌన్సిల్ ప్రారంభం ముందు మహిళా సమైక్య పథాకాన్ని జిల్లా మహిళా సమైక్య ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ జన గణన, నియోజకవర్గ పునర్విభజన అంశాలతో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయాలని,మహిళా రిజర్వేషన్ల కోసం అనేక సంవత్సరాలుగా భారత జాతీయ మహిళా సమైక్యగా పోరాటాలు చేస్తున్నామన్నారు.దేశ స్వాతంత్ర్యం తర్వాత భారత జాతీయ మహిళా సమాఖ్య 1954లో ఏర్పాటైందని నాటి నుండి నేటి వారికీ మహిళలకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమానత్వం కావాలని మహిళా సమానత్వం కోసం,సాధికారత కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఏళ్లుగా మహిళలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇస్తూ ఆ హామీలను విస్మరిస్తున్నారని ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల సమయంలో మహిళలకు పెద్దపీట వేస్తామని అనేక హామీలు ఇచ్చి విస్మరిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఈ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించక ముందే ఆయా హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారానికి హిందూ కోడ్ బిల్లు పై,వరకట్న నిషేధ చట్టం కోసం,సమాన పనికి సమాన వేతనం కోసం,మెరుగైన పని పరిస్థితుల కోసం,పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం,గృహహింస వ్యతిరేక చట్టం, సమాచార హక్కు చట్టం తదితర అంశాలపై నిరంతరం పోరాటం చేస్తుంది భారత జాతీయ మహిళా సమాఖ్య అని అభినందించారు. చట్టసభల్లో మహిళల ప్రాధాన్యం గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని ఆయా చట్టాలను అమలు చేయాల్సిన పరిస్థితులు ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ భుజాన వేసుకొని పురుషులతో సమానంగా మహిళలకు ఈ దేశంలో సమాన హక్కులు కల్పించే విధంగా ప్రయత్నాలు చేయాలని భవిష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో మహిళల హక్కుల సాధన కోసం,మహిళా సాధికారత కోసం,మహిళా సమానత్వం కోసం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు యాద పద్మ, పిల్లి రజిని,సావిత్రి,స్వప్న,రజిత తదితర మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన డీసీఎం వ్యాన్

## ఒకరి మృతి .మరొకరికి ౹ః౹గాయాలు



చేగుంట :మేజర్ న్యూస్: డీసీఎం వ్యాను ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం రోజున చేగుంట 44వ జాతీయ రహదారిపై జరిగింది. చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన వడ్డేపల్లి వేణుగోపాల్ అతని మిత్రుడు రంజిత్ తో కలిసి హైదరాబాదు నుండి చిన్న మల్లారెడ్డి గ్రామానికి ద్విచక్ర వాహనంపై ఉదయం బయలుదేరారు. చేగుంట సమీపంలోని 44వ జాతీయ రహదారిపై గల బ్రిడ్జ్ వద్దకు చేరుకోగానే అదే వైపు నుండి చేగుంటకు చేపల పిల్లల లోడుతో వస్తున్న డీసీఎం ఢీ కొట్టింది. దాంతో వేణుగోపాల్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన రంజిత్న ని నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, శవాన్ని తూప్రాన్ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్య రెడ్డి తెలిపారు.

# సమన్వయంతో పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలి

**- గ్రూప్-III పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు - అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ముందే చూసుకోవాలి : అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..అధికారులందరూ సమన్వయంతో గ్రూప్-111 పరీక్షను విజయవంతంగా పూర్తి చేసేలా చూడాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.ఈ నెల 17,18 వ తేదీన నిర్వహించే గ్రూప్-111 పరీక్షపై సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్ లో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్, తో కలిసిఅదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17,18 వ తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట వరకు , మధ్యాహ్నం 03.00 గంటల నుండి సాయంత్రం-5-30 కొనసాగే గ్రూప్-111 పరీక్షకు జిల్లాలో 5867 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ -06, రూట్ ఆఫీసర్స్ -06, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ -19, విధులు నిర్వహిస్తారని తెలిపారు.కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేర-ంవేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని, ఆర్టీసీ అధికారులు అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ -111 పరీక్షను జిల్లాలో పగడ్బందీగా నిర్వహించడానికి పోలీస్ నోడల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్- 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా,




తూప్రాన్ సబ్ డివిజన్లో -07 సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.ఒక్కో సెంటర్ కు( 05) మంది పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి అందరి సమన్వయంతో పటిష్ట భద్రత నడుమ పరీక్షలు విజయవంతంగా కొనసాగడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఆర్సీఓ నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులకు సూచనలుపరీక్షా సమయానికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థుల్ని హాల్లోకి అనుమతిస్తారు. పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసివేస్తారు. అభ్యర్థులు కేవలం చెప్పులు ధరించాలి. బూట్లు వేసుకుని రాకూడదు. బయోమెట్రిక్ తప్పనిసరి పరీక్ష కేంద్రంలో ప్రవేశించిన అభ్యర్థి నుంచి బయోమెట్రిక్ వేలిముద్రలు సేకరిస్తారు. బయోమెట్రిక్ పూర్తయ్యేవరకు అభ్యర్థులెవరూ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదు. అభ్యర్థుల సౌకర్యార్థం అరగంట కోసారి బెల్ మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తారు. అవసరమైతే ఇన్విజిలేటర్లను అడిగి సమయం తెలుసుకోవచ్చు. అభ్యర్థులు పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు అని వివరించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆదివారం అధికారులు ఇంటింటికి తిరుగుతూ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. సర్వే చెసేందుకు వస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్, కొంకటి అశ్విని, తిరుమల, వేల్పుల వెంకట స్వామి,బడే సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలలో భక్తుల ప్రత్యేక పూజలు



మద్దూర్/మేజర్ న్యూస్: కార్తీక మాసం రెండో సోమవారం ను పురస్కరించుకొని మద్దూరు మండలంలోని శైవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మద్దూర్ మండల కేంద్రంలోని రామాలయంలో అర్చకుడు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. బెక్కల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు శివప్ప ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల వద్ద మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ జి అంజయ్య గారికి ఘనంగా సన్మానించిన నాగ్వర్ గ్రామ ప్రజలు

రాయికొడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని నాగ్వర్ గ్రామ ప్రజలు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ జీ అంజయ్య గారికి సొమవారం నాడు ఘనంగా సన్మానించడం జరిగింది.గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా సొంత గ్రామం నుండి జిల్లా గ్రంథాలయ చైర్మన్
కావడం మాకు ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి అతున్నత స్థాయికి మరింత ఎదిగి మా గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని మరింత ఆశిస్తున్నాం అన్నారు.అనంతరం గ్రంథాలయ చైర్మన్ జీ అంజయ్య మాట్లాడుతూ నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఇల మా గ్రామ ప్రజలు నన్ను గ్రామానికి ప్రేమతో ఆహ్వానించి ఘనంగా సన్మానం చెయ్యడం అదృష్టంగా భావిస్తున్న అన్నారు, ఈ స్థాయికి ఎదగడానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కృషి వల్లనే సాధ్యం అయిందని తెలిపారు

